ఆకారమే లేని ఆనిరాకారునకా
కాకారమును దెల్పనెవరి తరము
కరచరణంబులే కలుగని వానికి
ఏమి సొంపును మదినెంచగలరు
అట్టిది యిట్టిది ఆరూపు యీరూపు
యని పల్కుటెల్ల హాస్యాస్పదంబు
కోటి దీప్తుల కాంతి మేటి కల్గిన తనకు
ఎట్టిరూపము మదినెంచగలరు
రూపమే లేని శక్తికి రూపుదెల్ప
ఎవరి తరమౌను సాధ్యము ఏరికౌను
ఆత్మ యాకార రహితమై యాదినుండి
దిగ్దిగంతము లందున దీప్తి చెందె.
ప్రేమ రూపంబు బ్రహ్మంబు ప్రేమ మయము
ప్రేమ ప్రేమతో సంధింప నేమమగును
కాన ప్రేమను పూర్తిగా కలిగియున్న
అద్వితీయ మునొందంగ అర్హుడగును.

పవిత్రాత్మ స్వరూపులారా!

ఈ నామము మీకు ఏ విధముగా కలిగినదనే విషయాన్ని మీరు గుర్తించాలి. పవిత్రము. యిది లాటిన్ పదము విర్ అనే పదమునుండి ఆవిర్భవించినది. విర్ అనగా మానవుడు అని. ఏ తావాతా యీ పవిత్ర స్వరూపుడే మానవుడు. ఆత్మ దివ్యత్వము తో కూడినది. రోమన్ దేశము క్రిష్టియన్ దేశము అయిన తరువాత జీసస్ పవిత్రమైన హృదయము కలిగినవాడని అతనికి ఒక పవిత్రమైన పేరును సార్థకము గావించే నిమిత్తమై పెట్టినారు. అదియే persona అనే పదము. Persona అనగా ఒక దివ్యత్వమని. ఈ Persona అనే రోమన్ పదమునుండే Person అనే ఆంగ్ల పదము ప్రారంభమైంది. ఈ Person అనే పదమునుండి మన భారతీయ సంస్కృతిని పురస్కరించుకొని వ్యక్తి అనే పదము వచ్చింది. వ్యక్తి అనగా అవ్యక్తమైన దానిని వ్యక్తీకరింప చేసేది. ఏది అవ్యక్తముగా వున్నది? దివ్యత్వమే అవ్యక్తముగా వున్నది. అదియే ఆత్మ. కనుకనే మానవత్వము లో దివ్యత్వముగా వుండిన ఆత్మను వ్యక్తీకరించే పవిత్రుడు కనుకనే మానవునికి పవిత్రాత్మ స్వరూపులారా అనే నామము సార్థకమైంది.

భగవంతుడు ప్రేమస్వరూపుడు. అతని యొక్క అంశమే మానవుడు.

206038902

కోపము లేని మానవుడు వుండవచ్చును. లేక సత్యము లేని మానవుడు వుండవచ్చును. శాంతి లేని మానవుడు వుండవచ్చును. కాని ప్రేమ లేని లేని మానవుడు జగత్తులో వుండుటకు వీలుకాదు. సర్వమానవుల యందిది ఏకత్వమై, దివ్యత్వమై ప్రకాశించే ప్రేమ తత్త్వము సమత్వముగా వుంటున్నది. ఈ ప్రేమను నవవిధ మార్గములలో అనుభవించవచ్చును. కానీ ప్రేమ ఒక్కటియే. కనుకనే మానవుడు కూడను భగవంతుని యొక్క చిదాంశమే. కానీ దురదృష్ట వశాత్తు మానవుని యొక్క ప్రేమ బాహ్యసంబంధమైన ప్రకృతియందు ప్రసరించటము చేత మానవుని హృదయము నందు యీ భగవత్తత్త్వమనేది ప్రతిబింబించలేకపోతున్నది. ప్రాకృత సంబంధము చేత మనసు మాలిన్యమవుతున్నది. కనుక మానవుని ప్రేమ దూషితమవుతున్నది. ఇట్టి దూషితమైన మానవ సరోవరమునందు భగవంతుని సుందర వదనారవిందము ప్రకాశించ లేకపోవుచున్నది. ఏనాడు మానవుని యొక్క ప్రేమ పరమాత్ముని వైపు ప్రసరించునో, దివ్యత్వము వైపు ప్రసరించునో ఆనాడే యీ భగవత్తత్త్వమనేది సుక్షేమముగా సురక్షితముగా తనకు ప్రకటింపచేస్తుంది. కదిలే జలములో ప్రతిబింబమైన చంద్రుడు కదలినట్టుగా వుంటుంది. సుస్పష్టమైన జలములో ప్రతిబింబించే చంద్రుడు సుస్పష్టముగా కనుపిస్తాడు. మాలిన్యమైన జలములో ప్రతిబింబించే చంద్రుడు మాలిన్యముగానే కనుపిస్తాడు. కనుక మానవుని మనస్సే సరోవరము. ఈ సరోవరము చంచలత్వములో కూడినప్పుడు అందులో ప్రతిబింబించే చిదాత్మ స్వరూపమైన ప్రేమ తత్త్వము కూడను చంచలముగానే కనుపిస్తుంది. మానవుని మనస్సు నిశ్చలమై, నిస్వార్థమై సుస్పష్టమైన జలముగా వుండినప్పుడు అందులో భగవంతుడు సుస్పష్టముగానే గోచరిస్తాడు. కాని యీనాటి మానవుని మనస్తత్త్వము అనేకత్వమైన, ప్రాకృతమైన భావము చేత కూడి వుండుటంచేత యిది మాలిన్యమైపోతున్నది. సర్వత్రా వుండినది భగవత్తత్త్వమైనప్పటికిని తన మానస సరోవరము నందు యేమాత్రము ప్రతిబింబించలేకపోవుచున్నది. సర్వాంతర్యామి యైన భగవత్ తత్త్వము హృదయమందు మాత్రమే లేదు. సర్వత్రా వుండిన భగవత్ తత్త్వము తనయందు ప్రతిబింబింపచేస్తున్నదే కాని తనయందు కూడను వున్నది. అనేక మంది భగవంతుడు నా హృదయములో వున్నాడు అని జవాబు చెప్పుతూ వుంటారు. ఇది చాలా పొరపాటు. ఇది సరియైన తత్త్వము కాదు. ఇది కేవలము భగవంతుని కించపరచినటువంటి సత్యము. ఇది ఒక పుష్పము. ఈ పుష్పము ఎక్కడ వుంది? నా చేతిలో వుంది. అప్పుడు నా చేయి పెద్దది యీ పుష్పము చిన్నది. భగవంతుడు నాలో వున్నిడంటే నీవు పెద్దవాడు భగవంతుడు చిన్నవాడు. కనుక నీవే పరమాత్మునిలో వున్నావు గాని పరమాత్మ నీలో లేడు. ఇట్టి విశాలమైన సత్యాన్ని మనము గుర్తించినప్పుడు దివ్యత్వము మనకు అర్థమవుతుంది. కాని భగవత్ తత్త్వాన్ని యీనాడు సంకుచితమైన భావముల చేతను అనుభవించటానికి ప్రయత్నిస్తున్నాము.

కనుకనే తెలిసి మెలుగు అన్నారు. తెలిసి జీవించు అన్నారు. జీవితమాపైనే

206038903

నమ్మకము లేని మానవునికి ఆత్మవిశ్వాసము యే రీతిగా కుదురుతుంది. ఆత్మవిశ్వాసము లేని వానికి మనస్సు అన్నివిధములా అనుమానముల పైననే ప్రసరిస్తుంది. అనుమానగ్రస్తుడైనవానికి సుఖశాంతులు శూన్యము. దృఢమైన విశ్వాసము లేనప్పుడు మానవుడు తనను తానే నమ్మలేడు. తనను తాను నమ్మలేని మానవుడు యితరులను యే రీతిగా నమ్మగలడు. ఇతరులను నమ్మలేని మానవుడు ఏవిధముగా తాను లోకములో కార్యాన్ని సాధించగలడు. అసాధ్యము. కనుకనే మానవుడనగా నమ్మకమైన జీవి అని దీని అర్థము. నమ్మిన దానిని ఆచరణలో పెట్టినప్పుడే నమ్మకము అభివృద్ధి అవుతుంది. దానితో బాటు శాంతిభద్రతలు కూడను తనను వెంటాడుతూ వుంటాయి. కనుకనే మానవత్వమునకు యీ పవిత్రమైన నమ్మకము అభివృద్ధి గావించటానికి ప్రేమనే ప్రధానమైన సూత్రము. భగవంతుని ప్రార్థన చేస్తుంటారు. ప్రార్థన అనగా కేవలము భగవంతుని అడుక్కోటము కాదు. భగవంతుని హృదయానికి హత్తుకోటము. అడుక్కోటమనే తత్వాన్ని మనము విస్మరించి అతుక్కునే తత్వానికి మనము ప్రయత్నించాలి. భగవంతుని యొక్క ప్రేమనిమిత్తమై మనము పాకులాడాలి అదే నిజమైన తపస్సు. కనుక ఎదురు చూచేదే తపస్సు ఎదురు తిరిగేదే తమస్సు అన్నారు. తపస్సనగా కేవలము యిల్లువాకిలి వదలి ఆలుబిడ్డలను వదలి అరణ్యమునకు పోయి కూర్చోటము కాదు. తపస్సనగా మనస్సునందున్న దుష్టభావములు వీడి భగవంతుని అనుగ్రహ నిమిత్తమై అర్రులు చాచి వుండటమే. కనుక ప్రేమనే యిందులో ప్రధానమైన సూత్రము. ప్రేమను మించినది మరొకటి లేదు. జగత్తులో. ప్రేమచేత సర్వము సాధించవచ్చును. కనుక అట్టి ప్రేమ నిమిత్తమై మనము తగిన ప్రయత్నములు చేయాలి.

తన మనస్సు, తన అభీష్టములు సర్వము భగవంతునికి అర్పితము చేసి ఆ అనుగ్రహ నిమిత్తమై మనము పాకులాడటమే నిజమైన భక్తి. భక్తి అనగా కొలువు అని ఒక అర్థము. సేవ అని రెండవ అర్థము. మూడవది భయముతో కూడిన స్నేహమని అర్థము. భగవంతునితో విభక్తము కానిదే భక్తి. ఎట్టి సమయమునందైనా, ఎట్టి కాలమునందైనా, ఎట్టి ప్రదేశమునందైనా, ఎట్టి విషయమునందైనా భగవంతునితో యే మాత్రము ఎడబాటు సంభవించకూడదు. ఏదో మన భక్తి యీనాడు ఒక పూజ రూము వరకు మాత్రమే పరిమితమవుతున్నది. ఒకదేవాలయము వరకు మాత్రమే పరిమితమవుతున్నది. ఆ దేవాలయములో వుండినంత వరకు, ఆ పూజామందిరములో వుండినంత వరకు మన భక్తిప్రపత్తులు మహావేగముగా వుంటుంటాయి. పరమ శాంతముగా వుంటుంటాది. కానీ ఆ ప్రదేశము వదలితిమా కస్సుబుస్సు అని కదలుతూ వుంటాము. ఇది సరైన భక్తి కానేరదు. మన వ్రతములకు, మన నియమములకు, మన కాలమునకు మన ప్రదేశమునకు, మన కర్మలకు అతీతమైన ప్రేమతత్వమే భక్తి. దేశకాల పరిస్థితుల ప్రభావమునకు యేమాత్రము అధీనము కాకూడదు. సర్వకాల సర్వావస్థలయందు కూడను దైవత్వమనే ప్రేమతత్వాన్ని మనము అభివృద్ధి పరచుకోవాలి. కనుకనే సతతం యోగినః అన్నారు. ఇలాంటి పవిత్రమైన ప్రేమతత్వాన్ని మనము అనుభవించే

కోసము, అందుకునే కోసం, అందుకున్న ఆనందమును తిరిగి పది మందికి పంచేకోసము తగిన కృషి చెయ్యాలి. మన ఆర్థికమునుగాని, మన ఆశయాలుగాని సరిగా నెరవేరనప్పుడు భగవంతునిపై భక్తి కొంత చలిస్తూ వుంటుంది. ఇది భక్తికి యే మాత్రము కూడను సంబంధమైనది కాదు. భక్తి హృదయమునకు సంబంధించినదే గాని దేహమునకు సంబంధించినది కాదు. దేహమునకు సంబంధించిన కష్టములకు, నష్టములకు, దుఃఖములకు, విచారములకు యీ హృదయమునకు సంబంధించిన భక్తిప్రపత్తులను యేవిధముగా మనము తిరస్కరిస్తాము. దేహమునకు అతీతముగా వుండే ప్రేమతత్వమే భక్తి. దీనినే పరమ భక్తి అని కూడను చెప్పవచ్చును. దీనినే అనన్యభక్తి అని కూడను చెప్పవచ్చును. కనుక యిట్టి అనన్యభక్తిని కలిగిన చిత్తమే హృదయానికి హత్తుకుంటుంది. కాలానుగుణ్యముగా మనము మారకూడదు. మన ప్రవర్తనలు కొంతవరకు మార్చుకోవాలి.

ప్రేమస్వరూపులారా! ప్రభావమునకు లొంగి మన స్వభావమును కోల్పోతున్నాము. మన స్వభావమును సుస్థిరమైన స్థితిలో మనము వుంచుకోవాలి. అదే దృఢమైన భక్తి. భక్తుడు కేవలము ప్రేమానుభవాన్ని మాత్రమే కోరుతూ వుంటాడుగాని ఆడంబరమునకు అహంకారమునకు యేమాత్రము గురికాడు. ప్రేమ, సానుభూతి అతనికి అత్యవసరము అట్టిది కానిది ఎట్టిదైనను తాను అంగీకరించడు. అద్దములో కనుపించుచున్న పదార్థము లు కంటికి మాత్రమే అందును గాని మన అనుభూతికి రావు కదా. మన ఆకలిని తీర్చదు కదా! ఆనందమును అందించలేదు. అదే విధముగనే భక్తుడు భగవంతుని ప్రేమానుభవమును అనుభవించటానికి తగిన కృషి చేస్తున్నాడు గానీ యీ ఆడంబరములకోసమని లేక అహంకారము కోసమని స్వార్థము, స్వప్రయోజనము నిమిత్తమై యీ ప్రేమను అనుభవింపచేయడు. కనుకనే యీ ప్రేమతత్వమనేది హృదయానికి హత్తుకునే దివ్యత్వమే. లోకములో యోగమని జ్ఞానమని, కర్మ అని, భక్తి అని అనేక విధములుగా వుచ్చరిస్తూ వుంటారు. ఇవన్నియు కేవలము అవినాభావసంబంధము అన్యోన్య ఆశ్రయము లే. ఇందులో ప్రత్యేకమైన తత్వము భక్తియే. మొదటిది కర్మమార్గము. లోకక్షేమ నిమిత్తమై, లోకానుగ్రహ నిమిత్తమై, లోకకళ్యాణ నిమిత్తమై అనేక విధములైన సత్కర్మలు ఆచరిస్తూ వుంటాడు. యజ్ఞయాగాదిక్రతువులలో పాల్గొంటాడు. సమాజసేవలో కూడను పాల్గొంటాడు. యివన్ని కర్మల యొక్క లక్షణములు.

ఐతే యీ కర్మలలో చాలావరకు కష్టము వుంటున్నది. యజ్ఞయాగాదిక్రతువులు ఆచరించవలెనన్న వేదములు శాస్త్రములు చక్కగా తెలుసుకొని వుండాలి. వేద శాస్త్ర యితిహాస పురాణముల యొక్క ప్రమాణములు తాను గుర్తించి వుండాలి. సామాన్యమైన ప్రజలకు యిది అసాధ్యము. ఇంక జ్ఞానము. శాస్త్ర జ్ఞానము, గ్రంథ జ్ఞానము, అనుభవ జ్ఞానము, ఆచార జ్ఞానము, సామాన్యమైన జ్ఞానము యీ అన్ని జ్ఞానముల యొక్క సారాన్ని కలిపినప్పుడే నిజమైన ఆత్మజ్ఞానమవుతుంది. సర్వగ్రంథములయొక్క సారము, సమస్తమతముల

యొక్కటి వృత్యము, సర్వ మార్గముల యొక్క గమ్యము ప్రేమ తత్వము ఒక్కటే. కానీ యీ జ్ఞానమునందు మానవుడు అంత వృత్తిర్ణుడు కావటానికి అవకాశము వుండదు. అద్వైత దర్శనం జ్ఞానం అన్నారు. అనగా అనేకత్వములోవున్న ఏకత్వమును గుర్తించటమే జ్ఞానము. అన్నారు. అదే మన భారతీయులు ప్రప్రథమముగా అందించినది. వందనం. నమస్కారము. అనగా అనేకముగా వుండిన యీ వేళ్లను ఏకముగా చేర్చటమే నమస్కారము. అనేకత్వములోని ఏకత్వాన్ని నిరూపిస్తూ వచ్చారు. కనుకనే మానవత్వము లోపల ఏకత్వమనేది అంత సులభముగా మనము అందుకోలేము. ఇక యోగము. యోగః చిత్తవృత్తి నిరోధకః. యీ చిత్తము నరికట్టటమనేది మరింత కష్టమైన విషయము. మానసిక యింద్రియములను అరికట్టుకోటము యింత సులభమైనది కాదు. కఠినమైన సాధన సల్పనప్పుడే యిది సాధ్యమవుతుంది. అనేక కష్టములకు, నష్టములకు, దుఃఖములకు, విచారములకు కూడను ఎదుర్కొన వలసి వస్తుంది ఇలా జీవితములో జరిగే కష్టములకు నష్టములకు ఎదుర్కొన్న మానవుడే కొంతవరకు ధన్యుడౌతాడు. వీటినన్నింటిని నెట్టుకొని, తట్టుకొని ముందుకు కొనసాగే ధైర్యము మానవునియందు చాలా తక్కువ. కనుక యోగాభ్యాసము చాలా దుర్లభమైనది. కష్టమైనది. భక్తి చాలా సులభమైనది. దానికి వేదశాస్త్ర యితిహాస పురాణములు చదవనవసరము లేదు. ఏ యజ్ఞ యాగాది క్రతువులు ఆచరించనక్కరలేదు. అనేకత్వములోని ఏకత్వమును గుర్తించనక్కరలేదు. కేవలము భగవంతుని ప్రేమ చేత తమ తమ యింద్రియములు తమ పాటికి హద్దులో నిల్చిపోతాయి.

ఈనాడు గ్రంథములు పఠించినవారుగాని కేవలము పాండిత్యమును మాత్రమే పొందగలుగుతున్నారు గాని ఆచరణలో ఏమాత్రము అనుభూతి కలిగించటంలేదు. ఆ ఆచరణలో పెట్టినదే మనకు నిజమైన ఆస్తి. ఆచరణ లేని విద్యలు ఎన్ని చదివినప్పటికిని యివి కేవలము ఆడంబరములతో కూడినవే. కనుక ఒకటి రెండైనను మనము ఆచరణలో పెట్టటానికి తగిన కృషి చెయ్యాలి.

సకల విద్యలు నేర్చి సభ జయించగ వచ్చు
శూరుడై రణమందు పోరవచ్చు
రాజరాజై పుట్టి రాజ్యమేలగ వచ్చు
హేమ గోదానము లీయవచ్చు
గగనమందున్న చుక్కలు లెక్కగొన వచ్చు
జీవరాసుల పేర్లు చెప్పవచ్చు
అష్టాంగ విద్యల నభ్యసించగ వచ్చు
చంద్రమండలమైన చేరవచ్చు
కాని దేహేంద్రియముల రికట్టి ఎపుడు
మనసు నిల్పి యంతర్ముఖముగను జేసి

206038906

నిశ్చల సమాధి చిత్తుపై నిలువలేడు.

కనుక యీ ప్రేమ తత్వాన్ని నిలుపుకునే మార్గమే మానవుని ప్రధానమైన లక్ష్యము. మానవునకు మానవునకు ఐదు విధములైన భక్తి తత్వములు కలవని శాస్త్రములు బోధిస్తున్నాయి. బ్రహ్మ తత్వము, దైవ తత్వము, యింద్ర తత్వము, చంద్ర తత్వము, అమరత్వము. యీ అన్నింటి కంటెను ప్రేమ తత్వమే ప్రధానమైనదిగా భావించారు గోపికలు. మానవుని యందే సమస్తము యిమిడి వుంటున్నది. ప్రతి ఒక్క తత్వము మానవుని యందే ఆవిర్భవించుతున్నాయి. ఇవన్నియు ఒక ప్రేమ అనే పాశము తోనే కట్టబడి వుంటున్నాయి. కేవలము మణులయందు సూత్రము చేరినట్లుగా అందరి మానవుల యందు యీ ప్రేమసూత్రము సమత్వముగా ప్రసరిస్తూ పోతున్నది. కనుక సమస్త భావములను, సమస్త మార్గములను, సమస్త ధర్మములను సమస్త కలకములను, సమస్త గమ్యములను చేర్చేది ప్రేమ తత్వము ఒక్కటి మాత్రమే.

తివిరి యిసుమున తైలంబు తీయవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధింప వచ్చు
భజన లేకుండ పరభక్తి పొందలేరు
తత్వమెరుగక భవవార్ధి దాటలేరు.

కనుక ప్రేమ తత్వాన్ని పొందిన వారు మాత్రమే యీ భవమును దాటగలరు. కనుక మన సర్వస్వము భగవంతునికి అర్పితము గావించి తనప్రేమానందము కోరటమే ప్రధానమైన మార్గము.

ఒక చిన్న ఉదాహరణము. ఒక కన్య పెండ్లి అయిన తక్షణమే తన సర్వస్వముగా భావించిన సర్వము కూడను, కని పెంచి పెద్ద చేసిన తల్లిని, పోషించి, అభివృద్ధి చేసి కళ్యాణము గావించిన తండ్రిని తోబుట్టిన అక్క చెల్లెండ్లను, అన్నదమ్ములను విసర్జించి ఒక నూతనమైన వ్యక్తితో సంపూర్ణ విశ్వాసముతో అతని వెంట పోతుంది. తన యింటియందున్న భోగ భాగ్యములను యే మాత్రము తాను ఆశించదు. అదే విధముగనే మన మనస్సుయిక్క తత్వము భగవంతునికి అర్పితము గావించిన తరువాత తన మనస్సు, తన ధనము, తన మానము, తన భావము, తన ప్రేమ సర్వము భగవంతునికి అర్పితమై పోతుంది. అదియే నిజమైన అనన్య భక్తి అన్నారు. ఒక పదార్థమును త్యాగము చేయక మరొక పదార్థము అందుకొనుటకు అర్హత లేదు. మనలో వున్న అశాంతిని అర్పితము చేసినప్పుడే ప్రశాంతిని మనము పొందటానికి వీలవుతుంది. అసమానత్వము, త్యాగము చేసినప్పుడే సమానత్వము మనలో పెంపొందుతుంది. ద్వేషము త్యాగము చేసినప్పుడే ప్రేమ మనలో ఆవిర్భవిస్తుంది. ఒకదానిని మనము త్యాగము చేయక మరొక దానిని పొందటానికి యే మాత్రము అవకాశము వుండదు. షాపుకి వెళ్ళి పదిరూపాయలు షాపు కీపరుకు యిచ్చినప్పుడే వాడు ఒక కర్చీఫ్ మన ముఖాన కొడతాడు. నీవు ఆయా పదార్థములకు చెల్లించవలసిన సుంకము చెల్లించినప్పుడే ఆ పదార్థము నీకు దక్కుతుంది. చిక్కుతుంది. అట్లు చెల్లించక, అట్లు అందించక

206038907

పరమ పవిత్రమైన ప్రేమ తత్త్వము లభ్యము కావాలంటే సాధ్యమా? ఒక్కొక్క సమయమునందు భగవంతుడు అనేకమందిని అనేక విధములుగా పవిత్రమైన, ఉన్నతమైన మార్గానికి తెప్పించే నిమిత్తమై బాధలనందిస్తాడు. కష్టములు కలిగిస్తాడు. అగ్నికి ఆకర్షణాశక్తి లేదు కానీ సమీపించినవానికి వెలుతురును వేడిని అందిస్తుంది. అదే విధముగనే భగవంతుడు జ్ఞాన భాస్కరుడు. అతనిని సమీపించిన వానికి దుఃఖములు, కష్టములు నివారణ అయిపోయి ఆనందము సుఖము ప్రాప్తిస్తుంది. అంతేకాదు. భగవంతుని సమీపము లేకుండా దూరముగా వుండినట్లుగా భావము తలచినప్పుడు భగవంతుని అనుగ్రహముగాని, భగవంతుని కృపగానీ యే రీతిగా మనకు లభ్యమవుతుంది. భగవంతుడు మాటలాడలేడే, భగవంతుడు దర్శనమీయలేడే, భగవంతుడు నన్ను పలుకరించలేడే యీ విధముగా విచారణ చేస్తే వచ్చే ఫలితము ఏమిటి? నీవు మానసికముగా భగవంతునికి ఎంత సమీపములో వున్నావు. నీవు ఆచరణలోపల భగవంతునికి ఎంత సమీపములో వెడుతున్నావు. మొట్టమొదట తనను తాను పరిశీలన చేసుకోవాలి. అంతేగాని భగవంతునికి ఆగ్రహముగానీ అనుగ్రహముగానీ రెండూ లేవు. ఇతే ఆగ్రహములో కూడను అనుగ్రహమువుంది. దండములో కూడను దయ వుంది. కోపములో కూడను కృప వున్నది. భగవంతుని యొక్క తత్త్వము చక్కగా అర్థము చేసుకున్నవారికే యిది చక్కగా అర్థమవుతుంది. సరియైన మార్గములో ప్రవేశింపజేసి భక్తుని ఆదర్శవంతమైన జీవితములో అర్పించే నిమిత్తమై కొన్ని విధములైన శిక్షనందిస్తా వుంటాడు. ఆ శిక్ష మన రక్షణ నిమిత్తమేనని మనము భావించాలి. కష్టము లేకుండా సుఖము లేదు. ఒకానొక తోటమాలి తెల్లవారి మొదలు రాత్రి వరకు కూడను కడవ తలపైన పెట్టుకొని మొక్కలుకు నీరుపోసి చాలా దానిని అభివృద్ధిగా విస్తూ వచ్చాడు. ఒకనాడు అతనికి తలబాధ వచ్చింది. తలపైన వున్న కుండను క్రింద పెట్టటానికి ప్రయత్నము చేసి యింటికి వెళ్ళిదామా అని విచారిస్తున్నాడు. అప్పుడు పైనున్న కుండ అతనికి ఒక చక్కని ప్రబోధ చేసింది. పిచ్చివాడా కష్టఫలే. కష్టము లేకుండా మనకు సుఖము లభించదు. నా విషయమే నీకు ఆదర్శము. బోధిస్తాను వినుము. నేను మొట్టమొదట అందరి కాళ్ళ క్రిందను దుమ్ముగా ధూళిగా వుండేదానిని. ఆ మట్టిని కుమ్మరివాడు తెచ్చి కాళ్ళతో తొక్కి నన్ను అనేక బాధలు పెట్టాడు. కడపటికి చక్రములో పెట్టి నన్ను అనేక విధములుగా చుట్టిపెట్టాడు. తరువాత అగ్నిలో వేసి కాల్చినాడు. నన్ను కొనటానికి వచ్చినవారు ప్రతి ఒక్కరు నన్ను మొట్టికాయలు కొట్టి నన్ను స్వీకరించారు. ఇన్ని కష్టములను నేను సహించటం చేత యీనాడు అందరి శిరస్సుల పైన నేను నాట్యమాడుతున్నాను. ఈ కష్టములకు నేను భరించుకోకుండా వుంటే నేను అందరి శిరస్సుపైనా ఎక్కే చోటి వుండేదాన్ని. కనుక నీవు కూడను అనేక కష్టములకు, నష్టములకు, దుఃఖములకు, విచారములకు గురైనప్పుడే నీవు వున్నత స్థాయియందు వుండగలవు. కనుక కష్టములే కష్టములే అని మనము యేమాత్రము కూడను నిరాశకు గురి

206038908

కాకూడదు. కష్టములను ఎదుర్కొని మనము సాధించటానికి ప్రయత్నించాలి. కనుక యిలాంటి కష్టములు మనము గుర్తైనప్పుడు కొంతవరకు దైవము యొక్క బలమును ప్రేమతత్వాన్ని మనము అభివృద్ధి పరచుకోవాలి.

ప్రతి మానవునియందు ఒక విపరీతమైన వికారమైన గుణము వుంటున్నది. ఇది ఒక రోగము. ఎలాంటి ఔషధమునకు నయమయ్యేది కాదు. ఏ డాక్టరు కూడను దీనిని డయాగ్నైజ్ చేయలేడు. ఇంతకీ యిది ఏ రోగము. అహంకారము. ఈ అహంకారము మానవుని శిరస్సులో చేరి అనేక విధములుగా యితనిని ఆడిస్తూ వస్తున్నది. ఇది కేవలము మానవునకు మాత్రమే కాదు. పశుపక్షి మృగాదులకు కూడా వుంటున్నది. ఎవరైనా మనిషిని చూస్తే కుక్క భౌ భౌ మని అరుస్తుంది. పంది దగ్గరకు వస్తే గుర్ గుర్ మని అరుస్తుంది. ఇవన్నీ అహంకారములయొక్క లక్షణాలే. ఒక వ్యక్తి బజార్లో నడుస్తూ వున్నాడు. ఒక శ్రీమంతుని యింటి ముందు ఒక కుక్క వుంది. తన జోలికి ఏమీ పోలేదు ఎవరు. కానీ బజార్లో పోయే వారినందరిని చూచి భౌ భౌ మని అరుస్తుండేది. అంటే ఏమిటి? ఇది నా యిల్లు దానికి యజమానిని నన్ను తప్పించి మీరు లోపలికి పోవటానికి వీలులేదు అనే అహంకారమే యీ ప్రదర్శనకు మూలకారణము. నా యిల్లు నేను అనుకుంటుందే గాని నేను అనేది యేమిటో తనకు అర్థము కాదు. ఆ నేను అనేది దానికి తెలియదు. అదే విధముగా యీనాటి మానవుడు కూడను నేను అనేది తెలియనప్పుడు వాడు కుక్కతో సమానము. ప్రతిక్షణము my body, my mind, నా చిత్తము, నా అంతఃకరణ ఎవరైనా ఖులెంగా వేసుకుంటున్నాడో నేనంటే ఎవరని. కనుక నేను అనే తత్త్వము గుర్తించుకున్నవాడే జ్ఞాని. నేను అని వుపయోగపెట్టుకుంటూ దాని అంతరార్థము గుర్తించనివాడే అజ్ఞాని.

వేదాంతము. ఏమిటి యీ వేదాంతము? గొప్ప విద్వాంసుని దగ్గరకు పోయి వేదాంతము అంటే ఏమిటి వేదమునకు అంత్యము జ్ఞానము అంటారు. ఉపనిషత్తులంటారు. ఇది కాదు వేదాంతము. నేను నేనటువంటి నేను యొక్క అంత్యమే వేదాంతము. నేను నేనై పోవటమే వేదాంతము. నన్ను మీరు తెలుసుకోవాలంటె మిమ్మల్ని మీరు తెలుసుకున్న తరువాత నన్ను తెలుసుకోటానికి వీలౌతుంది. కనుక నిన్ను నీవు చూచి నన్ను చూడు. నిన్ను నీవు చూచుకోకుండా నన్ను చూడటము వలన యేమాత్రము అర్థము కాదు. కనుక బాహ్యదృష్టి యందు తత్వాన్ని మనము అభివృద్ధి పరచుకొని దివ్యత్వమును అర్థము చేసుకోవాలంటే యిది అసాధ్యము. ఈశ్వరునికి మూడు ఆకారములన్నారు. ఒకటి విరాట్స్వరూపుడని. రెండవది హిరణ్యగర్భుడని మూడవది అవ్యాకృతుడు. ఈ మూడింటి అర్థము మనము చక్కగా గుర్తించుకుంటె యీ మమ్మూర్తి స్వరూపుడు ఎవరనేది మనకు అర్థమవుతుంది. విరాట్స్వరూపుడు ఎవరు? అర్జునునికి విశ్వాన్నంతా చూపినాడట అని అనేక రకములుగా యీ మూర్ఖత్వమైన అర్థములోనే మనము పడిపోతున్నాము. విశ్వస్వరూపుడు. దృశ్యకల్పితమైన యీ ప్రపంచమంతయు విరాట్స్వరూపమే. అనేక రూపనామములతో కూడిన యీ స్వరూ

216038909

పమే విశ్వస్వరూపము. నానా రూపములతో కూడి నానా భావములతో కూడి నానాత్వము లోపల మునిగిన యీ దృశ్యకల్పితమైన జగత్తే విరాట్ స్వరూపము. దీనినే జాగ్రత్ స్వరూపుడు అన్నారు. ఇంక స్వప్న స్వరూపుడు. అతడే హిరణ్యగర్భుడు. జాగ్రత్తులో మనము చేతులతో కాళ్లతో పని చేస్తున్నాము. కన్నులతో చూస్తున్నాము. చెవులతో వింటున్నాము. నోటితో మాట్లాడుతున్నాము. కాని స్వప్నావస్థలోపల మనము ఎన్నో పనులు చేస్తున్నాము. ఆ చేతులు ఎక్కడివి. ఎంతో ప్రయాణము సలుపుతున్నాము. ఆ కాళ్లు ఎక్కడివి. ఎంతమందితో మనము మాట్లాడుతున్నాము నోరు ఎక్కడిది. ఎన్నో చూస్తున్నాము ఆ కన్నులెక్కడివి. మన యీ దేహమునకు సంబంధించిన సర్వాంగములు కూడను స్తంభించి వున్నవి కదా స్వప్నములో యిన్ని అనుభవించే అంగములు ఏమిటి? అక్కడే హిరణ్యగర్భుడు. అక్కడే నిజమైన స్వప్న దర్శనము. అదే సూక్ష్మ స్వరూపము. అక్కడే అక్కడికక్కడ పుట్టింప చేస్తున్నాడు. సమస్త కర్మలు ఆ స్వప్నము నందే ఆచరింప చేస్తున్నాడు. అనగా అంతర్ముఖమైన భావముతో కూడిన చైతన్యము కనుక దీనికి హిరణ్యగర్భుడని పేరుపెట్టారు. ఇంక కారణ స్వరూపుడైన వాడే అవ్యాకృతుడు. అతనికి ఆకారము లేదు. ఆకారము లేని వాడు కాబట్టి అవ్యాకృతుడు అని యితనికి పేరు. కాని ఆనందము వున్నది. అనుభూతి వున్నది కనుక స్థూల, సూక్ష్మ కారణ స్వరూపులే విరాట్ స్వరూపుడు, హిరణ్యగర్భుడు, అవ్యాకృతుడు. ఈ మూడు ఎవరి యందు వుంటున్నవి? ఎక్కడ వుంటున్నవి? అన్నింటికి మనమే మూలకారణము జాగ్రత్తులో అన్నీ చూచి అనుభవించే వాడూ నేనే. స్వప్నావస్థలో అనుభవించే వాడూ నేనొక్కడే. సుషుప్తి యందు ఆనందించే వాడూ నేనొక్కడే. కనుక త్రికాలములందు కూడను ఏకత్వమును పొందిన ఆత్మస్వరూపము ఒక్కటే. జాగ్రత్తులో దేహము నందు స్వప్నములో మనస్సునందు, సుషుప్తిలో చిత్తమందు మూడింటి తత్వములను ఏకత్వముగా భావించినటువంటి దివ్యత్వమే ఈశ్వరత్వము.

శివరాత్రి అనగా మంగళకరమైనరాత్రి అని మనము భావిస్తున్నాము. ఈ శివుడు ఎక్కడ వుంటున్నాడు. ఒకరు చెబుతారు కైలాసములో వుంటున్నాడు శివుడని. వైకుంఠములో వుంటున్నాడు శివుడు. స్వర్గములో వుంటున్నాడు శివుడు. తిరుపతిలో వుంటున్నాడు శివుడు. కాశీలో వున్నాడు శివుడు. పర్తిలో వున్నాడు శివుడు అబ్బాబ్బ ఎన్ని రకాలుగానో ఎడ్రస్సులు యిస్తూ వుంటారు. ఇవన్నీ కూడను కేరాఫ్ ఎడ్రసులు మాత్రమే. నిజమైన ఎడ్రస్సు ఒకటి వుంది. ఈశావాస్య మిదం సర్వం. ఎక్కడ చూచినా వున్నాడు భగవంతుడు. కనుకనే మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః అని. భగవంతుడు లేని ప్రదేశముగాని వస్తువుగాని జగత్తులో లేదు. కాని నీ భావము మాత్రమే మార్పు చేసుకోవాలి. ఈ ఏకత్వమును నీవు గుర్తించాలి. ఆ దివ్యత్వమును గుర్తించినప్పుడే ఆత్మతత్వమునకు అర్థమవుతుంది. త్రోవ వెతుక్కోవాలి. ఏ త్రోవ మనము వెదకటము. ఎక్కడ నుండి వచ్చామో అక్కడకు పోయే త్రోవ వెతుక్కోవాలి. మనము ఆత్మభావము నుండి వచ్చాము.

బ్రహ్మనుండి మనము వచ్చాము. తిరిగి బ్రహ్మను చేరటానికి త్రోవ వెతకాలి. చాలామంది వస్తావుంటారు స్వామి మాకేమైనా ఒకమార్గము చెప్పండి అంటూవుంటారు. ఎక్కడనుండి వచ్చామో అక్కడికి పోతుంటే చాలు యింకేమీను చెప్పనక్కర లేదు. భాగవతము కూడను ఎచ్చట పుట్టినవాడచ్చటకే గుట నైజము ప్రాణికోటికిన్.

ప్రేమస్వరూపులారా! ఈ వర్షము ఎక్కడనుండి వస్తున్నాది. మేఘము నుండి వస్తున్నాది. ఈ మేఘములు ఎక్కడనుండి వచ్చాయి. సముద్రమునుండి ఆవిరిగామారి వచ్చినాయి. కనుక సముద్రమునుండి ఆవిరిగామారి, ఆవిరియే మేఘములుగా మారి, మేఘములే వర్షముగా కురిసి యీ వర్షమే వంకలుగా వచ్చి వంకలే నదులుగా వచ్చి యెక్కడ చేరుతుండాది? తిరిగి సముద్రములో చేరిపోతున్నాది. తిరిగి సముద్రములోనే చేరుతున్నాది. ఒక మట్టికుండ మన చేతిలో వుంది. మట్టికుండలో అనేక పనులు మనము చేసుకున్నాము. అనుకూలములు చేసుకున్నాము. చేయి జారి క్రిందపడింది. పగిలిపోయింది. పగిలిందని అక్కడ వదలిపెట్టాము. అందరూ నడుస్తూ నడుస్తూ కొన్ని దినముల లోపల అది మట్టిగా మారిపోయింది. ఈ కుండ మొట్టమొదట ఎక్కడనుండి వచ్చింది

ప్రేమస్వరూపులారా! ఈ ప్రపంచమంతయు కేవలము ఒక అగ్ని ball వంటిది. ఈ ball లోపల అగ్ని ఎక్కడ వుంది. లోపల వెలుపల సర్వత్ర వుంటున్నాది. కనుక దీనిని పురస్కరించుకొనియే వేదము, స్మృతులు, యితిహాసములు, పురాణములు అన్నియు కూడను అంతర్బహిశ్చ సర్వవ్యాప్య నారాయణస్థితః లోపల వెలుపల సర్వత్రా వుంటున్నాడు. సర్వత్రా వుండిన భగవంతుని వెతికేది ఎక్కడ.. అన్వేషణ అన్వేషణ అనుకుంటున్నాము ఎక్కడో ఒక ప్రదేశమునందు, ఒక్క కాలమునందు వుండినప్పుడే మనము వెదకటానికి వీలవుతుంది. సర్వత్ర సర్వవ్యాపియై వుండే భగవంతుని వెతికేది ఎక్కడ. వెతకటమే చాలా తప్పు. తనయందు రాగద్వేషములను దూరము చేసుకుంటే తాను తానుగానే ప్రకాశిస్తాడు. ఈ రాగద్వేషములే మరుగు చేస్తున్నాయి. తనయొక్క ఆనందమును కప్పివేస్తున్నాయి. ఆ కప్పబడిన మూతను తెరుచుకోటమే ప్రయత్నం. అదియే యీనాడు మనము చేయవలసిన సాధన. దైవము తానుగానే వున్నాడు. కనుక మానవుని యొక్క తత్వము దీనికి మనము ప్రయాణము చెయ్యాలి. ఎక్కడకు మనము ప్రయాణము చెయ్యాలి. దీనికై చక్కగా పోతన వ్రాశాడు.

జీవ శుభము లేదు దివ్యకీర్తియు లేదు
జగతి బుట్టి పుట్టి చచ్చి చచ్చి
పొరలనేల మనకు బుట్టని చావని
త్రోవ వెదకి కొనుట దొడ్డ బుద్ధి

అన్నాడు. ఇదియే ద్వాదశాక్షర మంత్రము. త్రోవ వెదుకు కొనుట దొడ్డ బుద్ధి. ఇవి 12 అక్షరాలు. మట్టినుంచే వచ్చింది. మట్టిలోకే చేరిపోయింది. మట్టినుండి వచ్చి మట్టిలోకి చేరిపో

తన్నది. నీరు వచ్చి నీరులో చేరిపోతున్నది. అగ్ని వచ్చి అగ్నిలో చేరిపోతున్నది. ఆకాశము వచ్చి ఆకాశములో చేరిపోతున్నది. కాని మానవుడు వచ్చి మానవుడుగానే నిల్చిపోతున్నాడు. వీడు వచ్చిన స్థానాన్ని మరచిపోతున్నాడు. తన కర్తవ్యమేమిటో తాను గుర్తించుకోలేకపోతున్నాడు. What is the purpose of Life? నా జీవితము యొక్క లక్ష్యము యేమిటనే విచారించుకోలేకపోతున్నాడు. ఒక శ్రీమంతుడు వచ్చి నన్ను అడిగాడు. What is the purpose of Life అని. అతను ఉత్తర ప్రదేశము వాడు. నేను చెప్పాను. ఖానా, పీనా, సోనా, మర్‌నా అన్నాను. తినటము త్రాగటము, నిద్రించటము, చచ్చిపోవటము యివి నాలుగే నీ లక్ష్యములన్నాను. ఇవి కేవలము పశుపక్షిమృగాదులు కూడా చేస్తూనే వున్నాయి. యింక వీటి కంటె మానవుడు ఉత్కృష్టుడు అని ఎట్లా చెప్పగలవు. జంతూనాం నరజన్మ దుర్లభము. మానవుడు చాలా ఉత్కృష్టమైన వాడు దుర్లభమైన వాడు. ఎట్లా దుర్లభము. ధనము సంపాయించటములో దుర్లభము. దీని కోసమేనా మనము పుట్టటము. కాదు కాదు. ధనము లేనివాడు బ్రతకటం లేదా! నిజమే మన జీవితమునకు అవసరమైన ధనము అవసరమే. కాని మితి మీరి వుండటం వలననే మతి చెడిపోతున్నది. తన యొక్క జీవిత గమ్యమును తాను గుర్తించటానికి ప్రయత్నించాలి. విజ్ఞాన సుజ్ఞాన ప్రజ్ఞాన అని పేరు ప్రతిష్ఠలు పొందిన మానవుడు మృగముల వలె జీవించటము యిది కేవలము మానవత్వమునకే తలవంపులు. వాదములో మన బలమునంతా ప్రదర్శిస్తున్నాము. ఈ తర్క వాదములో మన జీవితమునంతా వ్యర్థము చేస్తున్నాము. దొప్పచదు వరినని విఘ్నపడుతున్నాము. ఇది కాదు మనని జన్మైన గుణము యొక్క ప్రభావము. మన తత్వాన్ని గుర్తించి మనము వర్తించాలి.

మానవుడంటే ఏమిటి? దీని అర్థము ఆ పదమునందే వుంటున్నది. మా-న-వ. మా అనగా అజ్ఞానము. న అనగా లేకుండా. వ- వర్తించటము. ఆ పదమునందే వుంటున్నది యింకొకరు నీకు చెప్పనక్కరలేదు. అజ్ఞానము లేకుండా వర్తించే వాడే మానవుడు. అజ్ఞానము అంటే ఏమిటి? తాను కానటువంటి దానిని తానుగా భావించుకోటమే అజ్ఞానము. తాను దేహము కాదు. తాను కానటువంటి దేహాన్ని తానుగా భావిస్తున్నాడు. తాను మనస్సు కాదు. తనది కాని మనస్సును తనదిగా భావిస్తున్నాడు. ఇట్టి వాడే ధృతరాష్ట్రుడు. తనది కానటువంటి దానిని తనదిగా భావించుకోటమే అజ్ఞానము యొక్క లక్షణము. ఐతే వుండినంతవరకు దేహమును పోషించుకోవలసినదే. మనసు నిగ్రహించుకోవలసిందే. కర్తవ్యమును నిర్వర్తించవలసిందే. జీవితనావ నడపవలసిందే. ఐతే మమత్వమును మాత్రము కొంతవరకు తగ్గించుకోవాలి. ఈ మమత్వము వుండినంతవరకు వానిని అశాంతి వెంటాడుతూనే వుంటుంది. ఎవరో ఒక పల్లె మనిషి ఏదో కొంత దూరము టౌన్లో తన బిడ్డను యిచ్చి పెండ్లి చేయటం చేత తన బిడ్డను చూడటానికని వెళ్లుతూ వుండినాడు. పేదవాడు. భార్య చెప్పింది 'ఏమిటండి! మన చెఱుకు తోటలో చెఱుకు ముక్కలున్నాయి కదా కొన్ని తుండ్లు కొట్టి తీసుకుపోయి కొన్ని బిడ్డకు యివ్వండి' అని చెప్పింది. కట్ట కట్టుకున్నాడు. రైల్వే

స్టేషనుకు వెళ్ళాడు. టిక్కెట్టు తీసుకున్నాడు. చెరకు కట్టతో రైలు ఎక్కాడు. స్థలము లేకపోతే యెందో ఒక మూల దానిని పెట్టాడు. తాను ఒక చోట కూర్చున్నాడు. టిక్కెట్టు కలెక్టరు వచ్చాడు. వాడు ఏదో రీతిగా పొందాలి కదా ధనము. అందువల్ల అటుయిటూ చూచి చెరకు కట్ట ఎవరిది అన్నాడు. అంతటిలో మాటలు విరమించలేదు. దీనికి లగేజి ఛార్జీ కట్టాలన్నాడు. లగేజి చార్జీ అనేటప్పటికి ఇంతను యేమి నోరు తెరచలేదు. గమ్మునున్నాడు. ప్రక్కన వున్న వాడు కొంచెము యుక్తిపరుడు. ఎవరు చెప్పలేదు కదా అని ఆ కట్ట నాదేను అన్నాడు. ఇతడికి ఐదు రూపాయలు సుంకం కట్టాలన్నాడు. ఐదు రూపాయలు కట్టాడు. కట్టను దగ్గర పెట్టుకున్నాడు రెండవ మనిషి. సరే దిగే సమయము లోపల ఆ owner కట్టను తీసుకు దిగాడు. దీనికి సుంకము కట్టినవాడు యినా కట్ట అని యిద్దరూ పోట్లాడుకున్నారు. చెరుకు కట్టనాది ఛార్జీ కట్టినది వాడు. యిద్దరూ పోట్లాడుతుంటే పోలీసు వారు వచ్చారు. న్యాయంగా చెప్పమని ఎవరిదీ చెరకు కట్ట. ఇది నాది అన్నాడు owner. దీనికి tax ఎవరు కట్టారు? నేను కట్టాను అన్నాడు రెండవ వాడు. నిన్ను ఎవరు కట్టమన్నారు? ఎవరు మాట్లాడలేదు. ఆ చెరకు కట్ట నేనే తీసుకుపోదామని కట్టినాను అన్నాడు. ఈ అభిమాన మమకారముతో నేకింత నష్టానికి కష్టానికి కారణము. పోలీసువాడు ఆ సుంకము కట్టినవానిని దూరము పొమ్మని యీ owner ను తీసుకుపొమ్మన్నాడు. ఏదో పాపం తాను కూడా రెండు చెరుకులు తీసుకొని వెళ్ళాడు ఈ విధముగా మానవునికి చిన్న చిన్న విషయము నందు కూడను మమకారము, మమకారము ఏమిటి మమకారము. ఇంత మమకారం పెంచుకోటం చేతనే మానవుడు అనేక విధముల అశాంతికి గురౌతున్నాడు.

కనుక భగవత్ తత్వాన్ని తాను మొట్టమొదట తాను గుర్తించుకోవాలి. నేనే భగవంతుడను అనే విశ్వాసమును బలపర్చుకోవాలి. శవుడంటే ఎవరు? ఒక చిన్న ఉదాహరణము మనము తీసుకుందాము. జీవితము లోపల అన్ని విధముల అనుభవించి ఒక శరీరము ప్రాణమును వదలింది. ఈ మృతదేహమును చూచి శవము అంటున్నాము. జీవించిన దేహము చూచి శివము అంటున్నాము. శివమునకు, శవమునకు వుండిన వ్యత్యాసము ఏమిటి? శివములో స్వస్వరూపమైన శ్వాస వుంటున్నది. శవములో శ్వాసము లేదు. శ్వాసము లేనటువంటిదే శవము. శ్వాసము వున్నటువంటిదే శివము. ఈ శ్వాసము అంటే ఏమిటి? విశ్వాసము. దైవవిశ్వాసము వుండినటువంటిదే శివము. దైవ విశ్వాసము లేనిదే శవము. అనగా ఏమిటి? తనయందే యీ శ్వాసము స్వస్వరూపము. సో-హం; సో-హం. యీ విధముగా ఉచ్ఛ్వాస నిశ్వాసములతో తన తత్వాన్ని తాను నిరూపిస్తూ వుంటున్నాడు. సోహం అనగా ఏమిటి? సో అనగా ఏమిటి? That. హం అనగా ఏమిటి? నేను. ఇదే తత్వమసి అని. అదే అహం బ్రహ్మాస్మి అనే మహావాక్యము. ఇది ఏ విధముగా మనకు బోధిస్తున్నది. ఎన్ని పర్యాయములు బోధిస్తున్నది. ఒక్క దినమునకు 21,600 పర్యాయములు సోహం నేనే దైవమును అని మనకు బోధిస్తూ వుంటున్నాది. ఇది మనము లక్ష్యము చేయటంలేదు. ఎక్కడో

పుస్తకాలలో వున్న విషయాన్ని మస్తకాల్లో చేర్చుకుంటున్నాము. మస్తకాలో వుంచిన దానిని ప్రాక్టికల్ లో పెడుతున్నామా? ఇంక యీ book knowledge వలన యేమి ప్రయోజనము. కనుక మా పిల్లలకంతా చెబుతూ వుంటాను. Knowledge అనేది ఐదు రకములు. పిల్లలారా ముఖ్యముగా యీ bookish knowledge అనేది యేమీ ప్రయోజనం లేదు. ఇది కేవలము ఒక superficial knowledge గా వుంటుంది. దాని తరువాత General knowledge కావాలి మనకు. ఈ General knowledge తరువాత discrimination knowledge కావాలి మనకు. విచారణా శక్తి. తరువాత ఐదవది Practical knowledge ఈ Practical knowledge మనం పొందాలంటే మొట్టమొదట మనము ఏ విధముగా ప్రయత్నము చెయ్యాలి. అక్కడ త్యాగము చెయ్యాలి. త్యాగము చేసినప్పుడే మనకు devotion అభివృద్ధి అవుతుంది. ఈ devotion వచ్చేటప్పటికి discipline ప్రారంభమవుతుంది. ఈ discipline ప్రారంభమైన discrimination వస్తుంది. ఆ తరువాతనే determination అప్పుడే పట్టుదల వస్తుంది. కనుక మొట్టమొదట dedication మొట్టమొదట అర్పితము గావించాలి. ఏమిటి మనము అర్పితము చెయ్యాలి. ఇది మనసా, దేహమా, నీ ధనమా ఏమిటి నీవు అర్పితము చెయ్యాలి. ఏవీ భగవంతుడు కోరటం లేదు. భగవంతుడు ఎవరిది ఏ విధముగా ఆశించడు. నీవు అర్పితము చేయవలసినది కల్పితమైన అహంకారమే. అది నీవెంట జంట యింట వుండినంత వరకు నిన్నుయే మాత్రము సుఖపెట్టదు. కనుక యీ అహంకారమును నీవు అర్పితము చేసినప్పుడు నీవు సుఖశాంతులు పొందుతావు. కనుక నీవు అహంకారము ఎప్పుడు అర్పితము చేస్తావో అప్పుడే నీలో ప్రేమ ప్రారంభమవుతుంది. అదే devotion. ఈ ప్రేమ తత్త్వము అభివృద్ధి అయ్యేటప్పటికి అక్కడ కొంతవరకు ఏది అనిత్యము ఏది నిత్యము ఏది ఆత్మ ఏది అనాత్మ అని discrimination వస్తుంది. ఆ discrimination ప్రేమ లోపల discipline చక్కగా పాటిస్తావు. ఈ నాల్గింటి కూడిక చేత నీకు determination నిశ్చయము ధృఢముగా కలుగుతుంది. మనలో అహంకారము వుండినంతవరకు ఏ సుఖము వుండదు. సుఖము లేకపోతే నీకు కష్టములు అధికముగా వస్తాయి.

కొంతమంది పిల్లలు చేరి Football ఆడుతున్నారుట. ఒక గురువు శిష్యుడు చూస్తూ కూర్చున్నారు. ఈ శిష్యునికి చూచి చూచి విసుగుపుట్టిపోయింది పాపం. గురువు దగ్గరకు వెళ్ళి గురూజీ! ఏమిటి యీ football చేసిన పాపం. ఎవరి దగ్గరకు వచ్చినా దానిని వెంటబడి కాళ్ళతో కొట్టి పంపుతున్నారు. ఏ వ్యక్తి చూచినా చేతితో కొట్టుటం లేదు. కాళ్ళతోనే కొడుతున్నారు. ఈ పాపము యేమిటి స్వామి అని అడిగాడు. గురువు చెప్పాడు 'నాయనా! దీని లోపల యేముందో తెలుసునా! గాలివుంది. అదే అహంకారము. అదివుండినంతవరకు కూడను. కామ క్రోధ లోభ మద మాత్సర్యములనే అరిషడ్వర్గముల కాళ్ళ దెబ్బలు తప్పనికావు. ఈ దుర్గుణములంతా కూడను దానిని నిరంతరము కాళ్ళతో తంతూనే వుంటున్నాయి. ఈ

206038914

ఆట లోపల అరిషడ్వర్గములు ఒకవైపున సత్యధర్మ ప్రేమ శాంతి అహింస ప్రకృతిధర్మము
లు ఈ ఆరుగురు ఒకవైపున. వీరు వారు దానిని కొట్టుచున్నారు life అనే football ని. అహంకారమనే football ని. ఇటువైపున అటువైపున ఒకొక్క గోల్ వుంటున్నది. అదే ఇహమును సూచించు హేమ తారక విద్య పరమును సూచించు బ్రహ్మవిద్య. ధర్మవిద్య బ్రహ్మవిద్య రెండు గోల్స్. ఈ రెండింటి మధ్య ఈ బాల్ పోతే గోల్ అయింది. ఈ రెండింటిని తప్పి అవతల పోతే out అయిపోయింది. కనుక మన జీవితమనేది కొడుతూ కొడుతూ ఈ ధర్మమునకు బ్రహ్మమునకు అతీతముగా పోకూడదు. దీనికి లొంగి అదుపులోనే మనము వెళ్ళాలి.

దివ్యాత్మస్వరూపులారా! మానవత్వమును ఎక్కడో ఏదో ఒక విధముగా మీరు భావించరాదు. దైవత్వమే మానవత్వము. దైవం మానుష రూపేణా. మనుష్యరూపములో వున్న దైవమే ప్రధానమైనది. ఈనాడు కేవలము మూర్ఖత్వము చేతనే సజీవులను బాధించటము నిర్జీవులను పూజించటము జరుగుతూ వుంటున్నది. కనుక దైవమును పూజించటమంటే సర్వత్రా వుండిన ఏకత్వమును బలపర్చాలి. భగవంతుడు సర్వత్రా వుంటున్నాడు. రాయిలో వున్నాడు రప్పలో వున్నాడు. చెట్టులో వున్నాడు పుట్టలో వున్నాడు. గుట్టలో వున్నాడు. అన్నింటియందు వుండిన ఏకత్వము మనము విశ్వసించాలి. దేనికి తగిన స్థానము దానికి అందించాలి. ఏ ఒక్క దానిని మనము విసర్జించరాదు. ఎవరిని మనము దూషించరాదు. అదే మనలో వున్న ప్రధానమైన సగుణము. అలాంటి ఉత్తమ సగుణము మనము అభివృద్ధిగావించుకున్నప్పుడే చిత్తము పరిశుద్ధమవుతుంది. చిత్తశుద్ధి లేనివాడు ఎన్ని చేసినా ఏమి ప్రయోజనము లేదు. కనుక మనలో వున్న ప్రేమతత్త్వమును ప్రేమనిమిత్తమై మనము పోరాడి ప్రేమకే సంపూర్ణమైన అర్పితము గావించాలి. Love is God Live in Love. మీరు ప్రేమనే ఆశ్రయించి ప్రేమనే దైవముగా భావించుకొని ప్రేమలోనే మీరు అర్పితము కావాలి. అనేక పర్యాయములు చెప్పాను.

Start the day with Love
Fill the day with Love
Spend the day with Love
End the day with Love
This is the way to GOD.

కాన ప్రేమలోనే మనము భగవంతుని పొందాలి. ఈ ప్రేమ స్వార్థము, స్వప్రయోజనము కాకుండా దైవత్వముగా మనము భావించటానికి పూనుకోవాలి. కనుక ప్రేమతో పరమాత్మని చింతించండి. ఈనాడు మహాశివరాత్రి. రాత్రి అనగా చీకటితో కూడినది. అనగా చీకటితో కూడిన దీంట్లో దివ్యత్వమైన ప్రకాశమైన పేరును తలచాలి. అదే భగవన్నామము.

అసలు దేవుడంటే ఏమిటనే విషయమును కూడను మనము గుర్తిం

206038915

చాలి. రాత్రి పగలు లేకుండిన దినము. దినము కానటువంటివాడే దేవుడు. అనగా రాత్రి పగలు కానటువంటి వాడే దేవుడు. రాత్రి పగలు భూమిపైన వుండినవారికే. భూమధ్యరేఖపైన సూర్యుడు వచ్చినప్పుడు పగలు అవుతున్నది. భూమధ్యరేఖకు క్రిందకు దిగిపోయినప్పుడు రాత్రి అవుతున్నది. రాత్రి పగలు నీదృష్టిలోగాని భగవంతునికి రాత్రి పగలు లేవు. సమిష్టి స్వరూపుడే భగవంతుడని. అందరియందు వుండిన ఆత్మస్వరూపుడే భగవంతుడు. కనుక ఎవరిని చూచినా మనము గౌరవముగా మర్యాదగా పలుకరించి వారికి గౌరవాన్ని అందించాలి. దీనికోసమే చెబుతూ వుంటాను. You can't always oblige but you speak always obligingly. మనము భక్తి అనేదానిని పెడమార్గమును పట్టిస్తున్నాము. తెల్లవారి లేస్తే ఒక ఐదు నిముషములు ప్రార్థన చేయటము తిరిగి రాత్రి పండుకునే సమయములో ఐదు నిముషములు ప్రార్థన చేయటము యిది భక్తి అని, బొట్ పెట్టుకోటం భక్తి అని పూజలు చేయటం భక్తి అని యాత్రలుపోవటం భక్తి అని యివి మనము భావిస్తున్నాము. భక్తి అనగా కృతజ్ఞత. ఓ భగవంతుడా! ఇంత అపూర్వమైన మానవత్వమును నాకు అనుగ్రహించావు. ఇంత తెలివితేటలు నాకు అనుగ్రహించావు. ఇంత మేధాశక్తి నాకు అనుగ్రహించావు. శరీరనిర్మాణమునందే కాకుండా మేధాశక్తియందు కూడా. అనేక విధములైన జంతువులనుండి వుత్తమమైన మార్గానికి పంపించావు అందునిమిత్తమై నను కృతజ్ఞత చూపాలి. ఈ జన్మ యిచ్చినందుకే కృతజ్ఞత తెల్పాలి. ఒక కర్చీఫ్ పడితే దానిని ఎత్తి యిస్తే thanks అని అంటుంటాం మనము. ఇంటికిపోతే యింత కాఫీ యిస్తే thanks అంటున్నాము. దీనికి మనము యింత thanks అనుకుంటుంటే భగవంతుడు ఎంత అనుగ్రహించాడు మనకు. ఎన్ని పంపుసెట్లు పెట్టి కొడితే కుంభవర్షానికి సమానంగా వస్తుందా!. ఒక్క కుంభవర్షం కురిసిందంటే వంకలు కాల్వలు నిండి ప్రవాహంగా పారుతూవుంటాయి. ఈ కుంభవర్షము కురిపించినవారెవరు? ఎంత క్యాండిల్ బల్బు పెడితే సూర్యుని ప్రకాశము సాటి అవుతున్నదా. ఎన్ని ఫ్యానులు పెట్టినాగాని మలయమారుతము వీస్తుందా. ప్రపంచమునకు యింతగాలిని అందిస్తున్నది ఎవరు? ప్రపంచమునకు యింత వెలుతురు నందించినది ఎవరు! ప్రపంచమునకు యింత జలమును అందించినది ఎవరు? ఇన్ని అందించిన భగవంతునికి మనము కృతజ్ఞత చెప్పనక్కరలేదా? ఈ కృతజ్ఞత లేనివాడు మృగముకంటె హీనము చెప్పవచ్చు. భగవంతుడు యిన్నివిధములు పోషిస్తూ రక్షిస్తూ కాపాడుతున్నప్పుడు అతనికి కొంతవరకైనా thanks చెప్పాలి. ఆ దినే duty. కనుకనే Duty is God work is worship అన్నారు. నీ duty నీవు చేయటమే కృతజ్ఞత. మన కర్తవ్యమును మనము నిర్వర్తించాలి. ధనము అధికముగా అయిపోయేటప్పటికి మదము ఎక్కుతూ వుంటుంది. అసలు యీనాడు ధనము కోరేవ్యక్తులే అధికముగా వుంటున్నారు. మనధనము ఏమిటి? జ్ఞానధనమే ధనము. ప్రేమధనమే నిజమైన ధనము. ఆనంద ధనమే నిజమైన ధనము. ఈ ధనమంతా ఏమి చేస్తుంది. గొప్ప భవనాల్ని కట్టించవచ్చు.

206038916

ఫ్యాక్టరీస్ పెట్టవచ్చు. కార్లు కొనవచ్చు. కానీ భగవంతుని కొనేందుకు అవుతుందా? నీవు రోగానికి మందు కొనవచ్చును. రోగమును నివారణ అవుతుందా. అనిల్ కుమార్ చెప్పేడు ఎన్ని విధములైన మందులు తీసుకున్నప్పటికి భగవంతుని అనుగ్రహము లేకపోతే ఆ యొక్క జీవితము నిల్చటానికి వీలులేదు. నిజముగా ధనము మనకు అనేక అనుకూలములు చేస్తుంది. air condition అందిస్తుంది. కాని మానసిక శాంతి నందిస్తుందా? కనుక మానసిక శాంతే మానవునికి ప్రధానమైన లక్ష్యము. ఆ శాంతి ఎక్కడా లభించదు. ఒక్క భగవత్ప్రేమ యందు మాత్రమే లభిస్తుంది. ఆ ప్రేమలో వుండిన భావమూ, ఆ ప్రేమలో వుండిన శక్తిసామర్థ్యములు ఇంత అంత అని చెప్పటానికి వీలుకాదు. ఆ ప్రేమ చేతనే భగవంతుని స్మరించండి.